www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -179 మంగళవారం 10 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545



## లైఫ్ ఇన్స్యూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ తగ్గింపు?

తదుపరి భేటీలో నిర్ణయం?

హెల్త్, లైఫ్ ఇన్స్యూరెన్స్ ప్రీమియంపై ప్రస్తుతం 18 శాతం జీఎస్టీ

దీనిని తగ్గించే అంశంపై జీఎస్టీ కౌన్సిల్‌లో ఏకాభిప్రాయం

జీఎస్టీని తగ్గిస్తే వచ్చే లాభనష్టాలపై నివేదిక ఇచ్చిన ఫిట్‌మెంట్ కమిటీ

2లో.

# రైతన్నలాగే నేతన్ననూ ఆదుకుంటాం







ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- త్వరలో రుణాలు మాఫీ
- చేనేత అభయహస్తం లోగో ఆవిష్కరణ
- ఐఐహెచ్‌టీ విద్యార్థులకు నెలకు రూ. 2,500 ప్రోత్సాహకం
- అడగగానే ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు
- ఐఐహెచ్‌టీని మంజూరు చేశారు: రేవంత్ రెడ్డి ప్రశంసలు
- కొండా లక్ష్మణ్ బాపూజీ పదవులను, ఆస్తులను వదులుకున్నారన్న రేవంత్ రెడ్డి

2లో.

## అనర్హత ఎమ్మెల్యే సంగతి నాలుగు వారాలలో తేల్చండి

- ఈ లోగా అనర్హతపై నిర్ణయం తీసుకోండి
- అనర్హత ఎమ్మెల్యేల పిటిషన్ పై హైకోర్టు తీర్పు
- విచారణ షెడ్యూల్ ను సమర్పించాలని ఆదేశం
- ఆదేశాలు ధిక్కరిస్తే సుమోటాగా కేసు విచారిస్తాం




హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు ఎదురుదెబ్బ తగిలింది. అనర్హతపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ సెక్రెటరీకి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అనర్హత పిటిషన్లను స్పీకర్ ముందుంచాలని స్పష్టం చేసింది. నాలుగు వారాల్లోగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది. గడువులోపు ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లయితే సుమోటోగా మరోసారి విచారణ చేస్తామని తెలిపింది. ఈ మేరకు హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది.

పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ, ఇతరులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఇరుపక్షాల వాదనలు గత నెల 7న పూర్తయ్యాయి. నేడు తీర్పును వెలువరిస్తూ పిటిషన్ల విచారణపై షెడ్యూల్ రిలీజ్ చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. నోటీసులు ఎప్పుడు ఇస్తారు, విచారణ ఎప్పుడు జరుపుతారు, ఎప్పటివరకు వాదనలు వినాలి, ఎప్పటిలోగా ప్రొసీడింగ్స్ పూర్తి చేయాలనే విషయాలను ప్రకటించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా షెడ్యూల్ విడుదల చేయకపోతే సుమోటోగా విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. మిగతాది 2లో...



2లో.

## ఇక ఉప ఎన్నికలు ఖాయం

అనర్హత ఎమ్మెల్యేల తీర్పుపై హరీశ్ రావు

ఈ తీర్పు కాంగ్రెస్ కు చెంపపెట్టే

ఉప ఎన్నికలలో అన్ని స్థానాలు గెలుస్తాం..

## హైడ్రాతో డైవర్ట్ పాలిటిక్స్



2లో.

- కాంగ్రెస్ సర్కార్ పై బండి సంజయ్
- హైడ్రాకు తొలి మద్దతు ఇచ్చింది నేనే
- తాజా చర్యలతో నమ్మకం పోయింది
- పెద్దలను వదిలేసి పేదలను కొడుతున్నారు
- ఇది ముమ్మాటికి డైవర్షన్ పాలిటిక్స్..



## భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలు

కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటన

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:

కొన్నేళ్ల క్రితం కరోనా మహమ్మారితో వణికిన ప్రపంచాన్ని మంకీపాక్స్ అనే వైరస్ చుట్టుముడుతోంది. ఇప్పటికే ఆఫ్రికా, యూరోపియన్ దేశాల్లో వ్యాపించిన ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది.

మిగతాది 2లో...

# చివరి బాధితుని వరకు సహాయం

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

- భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం
- కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
- మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షలు
- ముంపునకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం
- తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమత్తులు
- డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు
- ప్రతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్
- భారీ వర్షాలు, వరదలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

2లో.



## పిఎసి ఛైర్మన్ గా అరికేపూడి గాంధీ



హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీతో పాటు ప్రజా పద్దుల సంఘానికి చైర్మన్లను నియమించింది ప్రభుత్వం. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వీ నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య నియామకం అయ్యారు. మిగతాది 2లో...

# రైతన్నలాగే నేతన్ననూ ఆదుకుంటాం

హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:
నేతన్నల రూ. 30 కోట్ల రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లి లలిత కళాతోరణంలో ఐఐహెచ్‌టీ(ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ)ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది నేతన్నలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు ఆర్డర్లు ఇచ్చిందని, కానీ బకాయిలు చెల్లించలేదని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చాక పెండింగ్ బకాయిలు చెల్లించి సిరిసిల్ల నేతన్నలను ఆదుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నేతన్నలను ఆదుకోలేదని విమర్శించారు. నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**అంతర్జాతీయ స్థాయిలో ఐఐహెచ్‌టీకి పేరు**

అంతర్జాతీయ స్థాయిలో ఐఐహెచ్‌టీకి పేరు వచ్చేలా కృషి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీని కలిసి ఐఐహెచ్‌టీ అవసరంపై వివరించామని, రాజకీయాలకతీతంగా కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. ఐఐహెచ్ టీ విద్యార్థులకు నెలకు రూ.2500 ప్రోత్సాహకం అందజేస్తామని చెప్పారు. విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులకు ఇస్తామన్నారు.

**చేనేత అభయహస్తం ప్రారంభం**

ఈ సందర్భంగా 'చేనేత అభయహస్తం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో 'నేతన్నకు చేయూత' పథకం కింద 36,133 మంది లబ్ధిదారులకు రూ.290 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు చీరుల పంపిణీఏడాదిలో మహిళా సంఘాల సభ్యులకు రెండు క్వాలిటీ చీరలు పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

# భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు

(మొదటి పేజీ తరువాయి)
ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలను గుర్తించినట్లు పేర్కొంది. అతడిని పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్ష ఫలితాల్లో రోగిలో వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ 2 ఓ÷ఔనీలీ వైరస్ ఉన్నట్లు గుర్తించామని చెప్పింది. అయితే ఈ ఏడాది మంకీ పాక్స్ సంబంధించి భారత్‌లో ఒక్క కేసు మాత్రమే నమోదైందని.. తొలిసారి దేశంలో 2022లో 30కిపైగా కేసులు వెలుగు చూశాయని అధికారులు తెలిపారు. ఈ కేసు.. 2022లో నమోదైన 30 కేసుల మాదిరిగానే అంత ప్రమాదకారి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. పూనీలీ క్లాడ్ 1 ఆరోగ్య అత్యవసర స్థితికి సంబంధించిన వైరస్ కాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. అయితే ఇది సోకిన వ్యక్తి ఓ÷ఔనీలీ తీవ్రతను ఎదుర్కొంటున్న దేశం నుంచి ఇటీవల ప్రయాణించిన ఓ యువకుడని తెలిసింది. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉందని.. ఆరోగ్య సమస్యలేవీ లేవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది. ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే.. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో ఓ÷ఔనీలీ కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా.. 220 మరణాలు సంభవించాయి.

# తెలంగాణకు నిధుల కేటాయింపులో వివక్ష

## నిధుల విభజనలో కొలమానాలు మారాలి -16వ ఆర్థిక సంఘం ముందు హరీష్ రావు వాదనలు

హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:
అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగు తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని 16వ ఆర్థిక సంఘానికి సూచించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ బనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం సోమవారం ప్రజాభవన్‌లో పలు రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ తరపున హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ వివేకానంద హాజరయ్యారు. తొలి రోజు 16వ ఆర్థిక సంఘం ముగిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.16వ ఆర్థిక సంఘానికి బీఆర్ఎస్ తరపున పలు ప్రతిపాదనలు చేసినట్లు



హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని సూచించామని అన్నారు. బాగున్న రాష్ట్రానికి తక్కువ నిధులు వచ్చేలా ప్రస్తుత విధానం ఉంది. మంచి పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. బాగా పని చేస్తున్న రాష్ట్రాన్ని ప్రోత్సహించే విధానాలు ఉండాలి. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవు. పట్టణీకరణ పెరుగుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు నష్టం జరుగుతోంది. తెలంగాణలో ఎత్తిపోతల పథకాలు మాత్రమే సాధ్యమవుతాయి. ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా నిధులు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవన్నారు. ఇంటింటికి నీరు కోసం కేంద్రం హర్ ఘర్ జల్ పథకాన్ని తీసుకొచ్చింది. కానీ, దాన్ని రాష్ట్రంలో మిషన్ భగీరథ రూపంలో గతంలోనే అమలు చేశాం. మిషన్ భగీరథ పథకానికి నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా నిధులు ఇవ్వలేదు. 15వ ఆర్థిక సంఘం సూచనల్లో ఒక్కదాన్ని కూడా కేంద్రం పాటించలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

# చివరి బాధితుని వరకు సహాయం

## రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:
వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయం అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిసలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి ప్రతిపాదించే నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను



క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆ÷-లనైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా ధృక్పథంతో రూ.16,500 కి పెంచినట్టు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురి కాగా, దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తు చర్యల వల్ల 2,454 మందిని రక్షించామని తెలిపారు. 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో ఆర్/బి, పంచాయితీరాజ్ విభాగాలకు సంబంధించి వేలాది కిలోమీటర్ల రహదారులు దెబ్బ తిన్నాయని, గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ఇప్పటికే తాత్కాలిక మరమత్తులు చేపట్టి కొన్ని రోడ్లను పునరుద్ధరించామని శాశ్వత ప్రతిపాదికన మరమత్తులు చేపట్టడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రెండు మూడు రోజుల్లో తయారు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన మరమత్తులను శాశ్వత ప్రతిపాదికన చేపట్టాలని సూచించారు. తాత్కాలిక మరమత్తులతో ఆశించిన ప్రయోజనం ఉండకపోవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు.

# అనర్హత ఎమ్మెల్యే సంగతి నాలుగు వారాలలో తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)
ఇది ఇలా ఉంటే గత ఏప్రిల్ 24న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు లోతుగా విచారించింది. బీఆర్ఎస్ తరఫున గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద పిటిషన దాఖలు చేయగా, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మరొకరు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు నేడు తీర్పువెలువరించింది..

# ఇక ఉప ఎన్నికలు ఖాయం . హరీశ్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:
ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. ఈ మేరకు ఆయన ఎక్ లో ట్వీట్ చేశారు.తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసన సభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు

# హైడ్రాతో డైవర్ట్ పాలిటిక్స్ . బండి సంజయ్

హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:
హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని ఆరోపించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా హైడ్రాతో డైవర్ట్ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, ఈ చర్యలతో హైడ్రా పై విశ్వాసం పోతుందన్నారు.. తాను మొదట హైడ్రాకి సపోర్ట్ చేశానని వ్యాఖ్యలు చేశారు.హైడ్రా తో సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దలను కొట్టాలని అంటూ పేదలను ఇబ్బంది పెట్టొద్దన్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్నారని అన్న ఆయన సామాన్యులను ఇబ్బందులు పెడితే ఊరుకోమన్నారు.
తెలంగాణలో ఎంపీ ఎన్నికల్లో 77 లక్షల ఓట్లు వచ్చాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే ఎక్కువగా సభ్యత్వం చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే వారికే టికెట్ పైరవీలు తన దగ్గర నడవదని తెలిపారు. ఇచ్చిన మాట తప్పకుండా పార్టీ కోసం పని చేసిన వారికి సీట్లు ఇచ్చి మాట నిలబెట్టుకుంటా అన్నారు. కాంగ్రెస్ పై ప్రజల్లో విరక్తి స్టార్ట్ అయ్యిందని తెలిపారు. బీఆర్ ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అన్నారు. వరదల వల్ల నష్టపోయిన వారి కోసం కేసీఆర్ యాగాలు చేయాలన్నారు. బిడ్డ జైలు నుంచి బయటకు రాగానే యాగం చేస్తున్నారని విమర్శించారు.

# పిఎసి చైర్మన్ గా అరికేపూడి గాంధీ

(మొదటి పేజీ తరువాయి)



పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రావూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు.%ఎస్టిమేట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, విజయ రమణారావు, కోరం కనకయ్య, రామ్‌దాస్ మాలోత్, యశస్విని మామిడాల, రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్ రావు, సుంకరి రాజు, టీ రవీందర్ రావు, యాదవ రెడ్డి నియామకం అయ్యారు.ప్రజా పద్దుల కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సంజీవ రెడ్డి, లక్ష్మీ కాంతా రావు, కౌసర్ మోహినోద్దీన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, మీర్జా రియాజుల్ హసన్ నియామకం అయ్యారు.కాగా బిఆర్ఎస్ నుంచి ఇటీవల కాంగ్రెస్ లో చేరిన గాంధీకి పిఏసి చైర్మన్ పోస్ట్ ఇవ్వడం పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు.. ఈ పోస్ట్ ను విపక్షానికి ఇవ్వడం అనవాయితీ అని గుర్తు చేశారు

# రేపు రాష్ట్రానికి కేంద్ర బృందం

హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:



రాష్ట్రంలో అకాల వర్షా లు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేంద్ర బృందాన్ని పంపనుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో వివిధ రంగాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించనుంది. ఈ నెల 11న కల్నల్ కీర్తిప్రతాప్‌సింగ్ నేతృత్వంలోని 6 గురు సభ్యుల కేంద్ర బృందం ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు సహా, వరద కారణంగా ప్రభావితమైన ప్రాంతాల్లో పర్యటించనుంది.ఈ బృందంలో కల్నల్ కేపీ సింగ్‌తో పాటుగా ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, రోడ్లు, రహదారుల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విభాగాలకు చెందిన అధికారులున్నారు. కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులు, అధికారులతో చర్చిస్తుంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కేంద్ర బృందానికి నేతృత్వం వహిస్తున్న కల్నల్ కీర్తిప్రతాప్ సింగ్‌తో ఫోన్లో మాట్లాడి, ఆదివారం నాటి తన ఖమ్మం పర్యటనలో తెలుసుకున్న అంశాలను, బాధితుల ఆవేదన, క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించారు.

# లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ తగ్గింపు?

హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:
హెల్త్, లైఫ్ ఇన్స్యూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీని తగ్గించే అంశంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం కీలక ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటిపై ప్రస్తుతం 18 శాతం జీఎస్టీ ఉంది. దీనిని తగ్గించే అంశంపై జీఎస్టీ కౌన్సిల్‌లో ఏకాభిప్రాయం వచ్చిందని, అయితే తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.కేంద్ర, రాష్ట్రాలకు చెందిన పన్ను అధికారులతో కూడిన ఫిట్‌మెంట్ కమిటీ ఈరోజు లైఫ్, హెల్త్, రీఇన్స్యూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీని తగ్గిస్తే కలిగే లాభనష్టాలను జీఎస్టీ కౌన్సిల్ ముందు ఉంచింది. జీఎస్టీ తగ్గింపుపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ తదుపరి భేటీలో నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే ఆధ్యాత్మిక ప్రదేశాల్లో హెలికాప్టర్ సేవలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది.

## ఢిల్లీలో బాణాసంచాపై నిషేధం..
## కాలుష్యంతో కేజ్రీవాల్ సర్కారు కీలక నిర్ణయం..!




వాయు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు ఢిల్లీలోని కేజ్రీవాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. జనవరి ఒకటో తేదీ వరకు బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగంపై నిషేధం విధించింది. ఈ మేరకు పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్ ఆదేశాలు జారీ చేశారు. గతేడాది సైతం ప్రభుత్వం ఢిల్లీలో బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో పటాకుల అమ్మకం, డెలివరీపై సైతం జనవరి 1, 2025 వరకు నిషేధం అమలులో ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసులు, డీపీసీసీ, రెవెన్యూ శాఖల సహకారంతో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం 21 ఫోకస్ పాయింట్ల ఆధారంగా శీతాకాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు.

## నేను పెట్రోల్, డీజిల్ వాహనాలకు వ్యతిరేకం కాదు



భారత్‌లో గత కొంతకాలంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సీఎన్‌జీ వాహనాలపై వాహనదారులు మక్కువ చూపుతున్నారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సైతం ఈవీ, సీఎన్‌జీ ఆటోమోటివ్ పరిశ్రమలకు మద్దతుగా నిలుస్తూ వస్తున్నారు. తాజాగా ఆయన పెట్రోల్, డీజిల్ వాహనాలపై వైఖరిని స్పష్టం చేశారు. తాను పెట్రోల్, డీజిల్ వాహనాలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. 64వ ఏసీఎంఏ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ మార్చేందుకు తప్పనిసరి చేయనప్పటికీ.. మార్కెట్ శక్తులు మార్పును నడిపిస్తాయన్నారు. బజాజ్ ఫ్రీడమ్ 125 ఉదహరిస్తూ.. బైక్ సీఎన్‌జీతో నడుస్తుందని.. పెట్రోల్‌తో నడిచే మోడల్స్‌తో పోలిస్తే 40శాతం పొదుపు చేయవచ్చన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు 60శాతం వరకు ఎక్కువ ఖర్చు కూడుకున్నవని.. ఈ ఖర్చు ప్రయోజనాలు చివరికి వాహన తయారీదారులు తమ స్వచ్ఛమైన ఇంధన వాహనాలను అందించేలా చేస్తాయన్నారు. భారతదేశ వాయు కాలుష్యంలో 40శాతం రవాణారంగం ద్వారానే ఉత్పత్తమవుతోందని.. అయితే, ఆ శాఖకు తాను మంత్రిగా బాధ్యత వహిస్తున్నానని.. అది మంచిదేనా? అంటూ ప్రశ్నించారు. నైతికత, ఆర్థిక వ్యవస్థ, జీవావరణ శాస్త్రం, పర్యావరణం సమాజానికి పునాది అన్నారు. మన జీవావరణాన్ని కాపాడేందుకు.. గాలి, నీటి కాలుష్యం నుంచి రక్షించాలన్నారు. క్లీన్ ఎనర్జీ వాహనాలు వినియోగదారుకలు, పర్యావరణానికి మేలు చేయడంతో పాటు దేశ విస్తృత ప్రయోజనాలకు కూడా ఉపయోగపడుతాయని వివరించారు. ఇతర దేశాలు క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం వెతుకుతున్నాయని.. తద్వారా లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించుకోవడమే కాకుండా ఎగుమతులను పెంచుకోవడానికి కూడా సాంకేతికత, ఆవిష్కరణలు, బయో-ఇంధనాలు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను అనుసరించడం ముఖ్యమన్నారు.

## విదేశీ గడ్డపై భారత్‌ను
## అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు




నిరుద్యోగంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటన పట్ల పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. నిరుద్యోగ గణాంకాలు ఆయనకు ఎక్కడ నుంచి వచ్చాయో తనకు తెలియదని మంత్రి వ్యాఖ్యానించారు. రామ్మోహన్ నాయుడు సోమవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. దేశంలో ఇవాళ ఎన్నో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సరైన శిక్షణ ద్వారా యువతకు అవకాశాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. యువతకు నైపుణ్య శిక్షణ నిరంతర ప్రక్రియని, దీన్ని తాము కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విదేశీ గడ్డపై రాహుల్ గాంధీ ఇలా మాట్లాడటం తగదని అన్నారు. గత పదేండ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచామని చెప్పారు. ఇతర దేశాలకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ దేశాన్ని అవమానించేలా మాట్లాడటం సరైంది కాదని మంత్రి దుయ్యబట్టారు. దేశంలో పరిస్థితిని మెరుగుపరి చేందుకు సాయపడేలా రాహుల్ గాంధీ ప్రయత్నించాలని హితవు పలికారు. రాహుల్ వ్యవహారశైలితో అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ట మసకబారుతుందని రామ్మోహన్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌తో తేలని పొత్తు.. హర్యానా ఎన్నికలకు తొలి జాబితా విడుదల చేసిన ఆప్



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీల మధ్య స్పష్టత రాలేదు. ఈ క్రమంలో పొత్తుపై ఆప్ కీలక ప్రకటన చేస్తూ సోమవారం సాయంత్రంలోగా కాంగ్రెస్ నుంచి ఎలాంటి ప్రతిపాదన రాకుంటే మొత్తం 90 స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా తొలి జాబితా విడుదల చేసింది. 20 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చే నెలలో జరగబోయే హర్యానా ఎన్నికల్లో పొత్తు కోసం కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాల్లో కనీసం 10 స్థానాల్లో పోటీ చేయాలని ఢిల్లీ పార్టీ భావిస్తోంది. అయితే కాంగ్రెస్ ఏడింటిని మాత్రమే వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. దీంతో ఇప్పటివరకూ పొత్తు చర్చలు ఓ కొలిక్కి రాలేదు. కాంగ్రెస్‌తో పొత్తుపై చర్చలు జరుగుతున్న వేళ ఆప్ తొలి జాబితా విడుదల చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా, కాంగ్రెస్‌తో పొత్తుకు సంబంధించి పార్టీ నాయకత్వం నుంచి తమకు ఇప్పటివరకూ ఎలాంటి సందేశం లేదని హర్యానా ఆప్ చీఫ్ సుశీల్ గుప్తా వెల్లడించారు. సోమవారం సాయంత్రానికి మొత్తం 90 అసెంబ్లీ స్థానాల అభ్యర్థులను ప్రకటించేందుకు ఆప్ హరియాణ శాఖ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కసరత్తు కొలిక్కివచ్చిందని, పార్టీ కేంద్ర నాయకత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన అనంతరం అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని చెప్పారు. ఆప్ సన్నాహాలతో కాంగ్రెస్‌తో పొత్తు విషయంలో చర్చల్లో ఎలాంటి పురోగతి లేదనే సంకేతాలు వెల్లడవుతున్నాయి. వచ్చే నెలలో హర్యానా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం





**ప్రజావినికిడి మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 09:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాజన్ గార్డెన్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులచే కంటి పరీక్షలు చేశారని దాదాపు మూడు వందల మంది కంటి వైద్య శిబిరానికి హాజరైనారని అన్నారు . ఇందులో భాగంగా నలభై మందిని కంటి ఆపరేషన్ కొరకు రేకుర్తి ఆసుపత్రి కి పంపిస్తున్నామని వారికి మెట్ పల్లి లయన్స్ క్లబ్ నుండి ఉచితంగా ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి హాస్పిటల్ కు పంపించి ఆపరేషన్ అనంతరం తిరిగి ఇక్కడికి తీసుకు వస్తామని ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకొని లబ్ధి పొందాలని అదే విధంగా ప్రతి సంవత్సరం మూడుసార్లు కంటి వైద్య శిబిరం రెండుసార్లు గుండె వైద్య శిబిరం చేస్తామని ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని పట్టణ గ్రామీణ ప్రజలు అత్యధిక మంది సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ పాఠశాలలో గాని హాస్టల్ లో గాని పేదవారికి ఫుట్ పాత్ వ్యాపారులకు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగానే గొడుగులు అందిస్తుందని పట్టణ గ్రామీణ ప్రజలు లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .


ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రెటరీ గూండా రాకేష్ కోశాధికారి నాంపల్లి వేణు గోపాల్ జెడ్ సి గడ్డం శంకర్ రెడ్డి మహాజన్ నర్సింలు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ ప్రోహర్ తుకారాం కోట గంగా జీవన్ మహాజన్ శివకుమార్ కటుకం రాకేష్ దొంతుల ఆంజనేయులు మర్రి భాస్కర్ ఇల్లెందుల వెంకటేష్ వెల్మల శ్రీనివాస్ తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్యురాలి తండ్రి ఆరోపణలు ఖండించిన సీఎం మమత



**కోల్‌కతా :** ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైయినీ వైద్యురాలి హత్యాచార ఘటనలో మృతురాలి తల్లిదండ్రులకు పోలీసులు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారంటూ వస్తున్న ఆరోపణలపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సోమవారం కోల్‌కతాలో స్పందించారు. ఈ ఆరోపణలను ఆమె ఖండించారు. ఇటువంటి పని తమ ప్రభుత్వం ఎప్పుడు చేయదన్నారు. తమ ప్రభుత్వంపై వెల్లువెత్తిన ఈ ఆరోపణల వెనుక కేంద్ర ప్రభుత్వ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. అందులో వామపక్ష పార్టీల ప్రమేయం సైతం ఉందని ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కుమార్తె హత్యాచార ఘటన కేసులో తాము మౌనంగా ఉండేందుకు కోల్‌కతా పోలీసులు తమకు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారంటూ గత వారం మృతురాలి తండ్రి ఆరోపించారు. దీనిపై సీఎం మమతా బెనర్జీపై విధంగా స్పందించారు. చనిపోయిన వైద్యురాలి కుటుంబానికి తాను నగదు ఇవ్వాలని ప్రయత్నించలేదన్నారు. అయినా నగదు ఇవ్వడం ద్వారా ఆ కుటుంబానికి జరిగిన నష్టాన్ని మాత్రం పూడ్చలేమన్నారు. హత్యాచార ఘటనతో విగత జీవిగా మారిన 32 ఏళ్ల ట్రైయినీ వైద్యురాలు చిరస్థాయిగా నిలిచి ఉండేలా.. ఆమె స్మారకార్థం ఏదైనా చేయాల్సి ఉందని సీఎం మమతా స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మృతురాలి కుటుంబ వైపునే ఉందని ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. మరోవైపు ఈ వైద్యురాలి హత్యాచార ఘటన అనంతరం రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తాయని గుర్తు చేశారు ఆ సమయంలో కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ పదవికి రాజీనామా చేసేందుకు ఐపీఎస్ అధికారి వినీత్ గోయెల్ సిద్ధపడ్డారన్నారు. కానీ మరికొద్ది రోజుల్లో కోల్‌కతా మహానగరంలో దసరా ఉత్సవాలు జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలపై అవగాహన ఉన్న వ్యక్తి ఆ పదవి నుంచి వైదొలిగితే ఎలా అని ఆయన్ని ప్రశ్నించానని సీఎం మమతా బెనర్జీ ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. ఈ హత్యాచార ఘటన వెలుగులోకి వచ్చిన నాటి నుంచి పోలీసులు వ్యవహరించిన తీరుపై మృతురాలి తల్లిదండ్రులు తమ ఆక్రోశం వివిధ సందర్భాల్లో వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. తమ కుమార్తె మృతదేహాన్ని చూసేందుకు ఆసుపత్రిలో మూడు గంటల పాటు వేచి చూడాల్సి రావడం.. మృతదేహాన్ని తమకు అప్పగించే సమయంలో ఓ సీనియర్ పోలీసు అధికారి నగదు తమకు ఇచ్చారని.. అయితే తాము దానిని తిరస్కరించామని మృతురాలి తండ్రి గత వారం ఆరోపించిన విషయం విధితమే.

# మరో వైరస్‌ను గుర్తించిన చైనా



కరోనా మహమ్మారి ప్రపంచాన్ని ఎంతలా పట్టి పీడించిందో అందరికీ తెలిసిందే. ఈ వైరస్ సృష్టించిన లాక్‌డౌన్‌లు, ఐసోలేషన్లు అన్నీ ముగిసిపోయి ఇప్పుడిప్పుడే ప్రపంచం మునుపటి సాధారణ స్థితికి చేరుకున్న దశలో... చైనాలో మరో కొత్త వైరస్‌ను గుర్తించారు. వెట్‌ల్యాండ్ వైరస్ అనే హానికర వైరస్‌ను శాస్త్రవేత్తలు గుర్తించారు. మెదడు వ్యాధులకు కూడా దారితీస్తోన్న ఈ వైరస్‌ను 2019 జూన్‌లో మొదటిసారి చైనాలోని జిన్‌జౌ ప్రావిన్స్‌లో గుర్తించారు. వైరస్‌కు గురైనట్టు గుర్తించిన తొలి వ్యక్తి వెట్‌ల్యాండ్ అనే పార్క్‌కు వెళ్లాడు. అక్కడే అతడికి వైరస్ సోకింది. అందుకే దీనికి 'వెట్‌ల్యాండ్ వైరస్' అని పేరు పెట్టారని 'ది న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్' పేర్కొంది. 2019లో ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియాలో ఉన్న వెస్ట్‌బ్యాంక్ అనే పార్క్‌లో ఓ పేను కాటుకు గురైన వ్యక్తి నిరంతర జ్వరం, పలు శరీర అవయవాలు పనిచేయని లక్షణాలతో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యాడని జర్నల్ పేర్కొంది. అయితే వైరస్ సీక్వెన్స్‌ను పరిశీలించి 'వెట్‌ల్యాండ్' వైరస్ అని పేరు పెట్టారని పరిశోధకులు పేర్కొన్నారు. గతంలో ఈ వైరస్‌ను గుర్తు తెలియని ఆర్థోనైరో వైరస్‌గా పేర్కొనే వారని చెప్పారు.

**17 మంది రోగులలో వెట్‌ల్యాండ్ వైరస్ గుర్తింపు..**

వెట్‌ల్యాండ్ వైరస్ లక్షణాలు మొత్తం 17 మందిలో ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. మొదటి వ్యక్తికి వైరస్ సోకడానికి కారణమైన అదే పార్కును సందర్శించిన వ్యక్తుల్లో ఈ వైరస్‌ను వైద్యులు నిర్ధారించారు. అదే లక్షణాలతో చేరిన వారిలో ఈ వైరస్‌ను గుర్తించారు. దీంతో పెద్ద సంఖ్యలో నమూనాలను స్వీకరించడం మొదలుపెట్టారు. చైనాలోని ఇన్నర్ మంగోలియా, హీలాంగ్జియాంగ్, జిలిన్, లియోనింగ్‌లలో ఈ రోగులను గుర్తించారు. వీరంతా తీవ్రమైన ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్టు గుర్తించినట్టు అధ్యయనం పేర్కొంది.

**వైరస్ లక్షణాలు ఇవే..**

వెట్‌ల్యాండ్ వైరస్‌కు గురైన అందరిలోనూ ఒకే విధమైన లక్షణాలు కనిపించడం లేదు. అయితే అందరిలోనూ జ్వరం, తలనొప్పి, మైకం, కీళ్లనొప్పులు, వెన్నునొప్పి వంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నాయి. కొందరికి చర్మంపై చిన్నగా, గుండ్రని ఎరుపు లేదా ఊదా రంగు మచ్చలు ఉంటున్నాయి. లెంఫాడెనోపతీ అనే లక్షణం కూడా కొందరిలో కనిపిస్తోంది. శరీరంలోని ఒక ప్రాంతంలో కణుపులు వాస్తున్నాయి. మెడ లేదా చంక వంటి భాగాల్లో వాపు కనిపిస్తోంది. అంతేకాదు వెట్‌ల్యాండ్ వైరస్ మెదడుపై కూడా ప్రభావం చూపుతోంది.

# ఎంపాక్స్ వ్యాధి వ్యాప్తిపై కేంద్రం అలర్ట్..
# స్క్రీనింగ్, టెస్టింగ్‌ల సంఖ్య పెంచాలని ఆదేశం

**ఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే.. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా.. 220 మరణాలు సంభవించాయి.

**రాష్ట్రాలకు కేంద్రం లేఖ..**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే వ్యాధిని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. అయితే తాజాగా జారీ చేసిన హెల్త్ అడ్వైజరీ ప్రకారం మన దేశంలో ఇప్పటివరకు ఒక్క మంకీపాక్స్ కేసు కూడా కన్ఫార్మ్ కాలేదు. కానీ అన్ని రాష్ట్రాలు ఈ వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది. ఆరోగ్యమంత్రిత్వ శాఖ సూచనలు పాటించాలని కోరింది. ఎయిర్ పోర్టుల్లో వ్యాధి అనుమానితులను గుర్తించేందుకు స్క్రీనింగ్ వేగవంతం చేసినట్లు కేంద్రం తెలిపింది. వారిని పరీక్షించేందుకు ఐసీఎంఆర్ పరిధిలోని పరిశోధనాశాలల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్మ సంబంధిత వ్యాధులకు చికిత్స చేసే క్లినిక్స్‌పై దృష్టిపెట్టాలని సూచించింది. ప్రజల్లో భయాలు పోగొట్టి.. వ్యాధి వ్యాప్తిపై అవగాహన కల్పించాలని కోరింది. అనుమానాస్పదంగా ఉన్న అన్ని కేసులను పరీక్షించి, ధ్రువీకరించిన రోగుల కోసం ఆసుపత్రులలో ఐసోలేషన్ సౌకర్యాలను కల్పించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించింది.



**మంకీపాక్స్ లక్షణాలు ఏంటి?**

మంకీపాక్స్ ఇన్‌ఫెక్షన్ సాధారణంగా 2-4 వారాల పాటు ఉంటుందని, సపోర్టివ్ మేనేజ్‌మెంట్‌తో రోగులు కోలుకుంటున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమావేశంలో వెల్లడైంది. అలైంగిక సంపర్కం, గాయపడిన వ్యక్తితో ప్రత్యక్ష సంబంధం లేదా సోకిన వ్యక్తి దుస్తులు లేదా బెడ్‌షీట్‌లను ఉపయోగించడం ఈ వ్యాధి సోకే అవకాశం ఉంటుంది.

జ్వరం
చలిగా అనిపించడం
కండరాల నొప్పి
తలనొప్పి
అలసట

**మంకీపాక్స్ చికిత్స ఎలా ?**

చాలా సందర్భాలలో దానంతటదే తగ్గుతుంది. కానీ కొందరిలో ఇది తీవ్రంగా ఉంటుంది. ఇప్పటి వరకు ఈ వ్యాధికి వ్యాక్సిన్ లేదా సూచించిన మందులు లేవు. రోగికి అతని లక్షణాల ఆధారంగా మాత్రమే చికిత్స చేస్తారు. వైద్యులు యాంటీవైరల్ మందులు ఇవ్వడం ద్వారా రోగి వ్యాధిని నియంత్రిస్తారు.

# దుసకల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు..





ప్రజావినికిడి,(షాద్ నగర్):సోమవారం కాళోజి జయంతి సందర్భంగా దుసకల్ ఉన్నత పాఠశాలలో వ్యవహారిక తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని తెలుగు ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ నిర్వహించారు. విద్యార్థులు తెలుగు పద్యాలు,పాటలు, ఉపన్యాసాలతో అలరించారు. విద్యార్థుల ప్రతిభ చూసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు పెద్దబాలశిక్ష పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుద్ధదేవ్,రెడ్యాలాల్, సతీష్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ది బెస్ట్ చైర్మెన్ శంకర్..!

## నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి..

### ప్రజాపతుల సంఘం చైర్మన్ వీర్లపల్లి శంకర్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు..




ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రజాపతుల సంఘం చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ప్రభుత్వం ఎన్నిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో చైర్మన్ శంకర్ ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సన్మానించారు. సోమవారం సాయంత్రం పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో పాటు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కింది స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త నుండి ఎదుగుతూ నేడు ప్రజాపతుల సంఘం రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు చేపట్టబోతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించండి

## సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన రెడ్డి లేఖ





హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:
సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి మిషన్ మోడ్‌లో పూర్తవుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయని లేఖలో వివరించారు. ఇందులో భాగంగానే.. నగరంలో ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని.. నగర శివార్లలోని చర్లపల్లిలో రూ.415 కోట్లతో కొత్త రైల్వే టర్మినల్ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతోందన్నారు. హైదరాబాద్‌కు సంబంధించిన ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు చర్లపల్లి రైల్వే టర్మినల్ కేంద్రం కానుందన్నారు. దక్షిణమధ్య రైల్వే కేంద్రమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఏడాది చివరి నాటికల్లా అత్యాధునిక వసతులతో ప్రజలకు ఈ రైల్వే స్టేషన్‌ను అంకితం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. అయితే రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు వచ్చి, పోయే మార్గాలు చాలా ఇరుకుగా ఉన్నాయని గుర్తు చేశారు. రేత్తి÷ల్ బస్ స్టేషన్, ఆల్ఫా హోటల్ మధ్యనున్న రోడ్డు ఇరుకుగా ఉన్న కారణంగా.. రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో చొరవచూపాలని ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు ఈ సహకారం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం

# పేద ప్రజల ఇళ్లను కుల్చొద్దు :రాజ్ కుమార్



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):సెప్టెంబర్ 9,
హైడ్రా కూల్చివేతలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేవంత్ సర్కార్ ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు బర్రె రాజకుమార్ హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇళ్ల కూల్చివేతలను నిలిపివేయాలని కోరుతూ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.గడిచిన పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా బఫర్ జోన్ ఎఫ్టిల్ భూములలో అనుమతులు ఇచ్చి నిర్మాణాలను చేపట్టడం జరిగిందని అలాంటి అక్రమాలను గత ప్రభుత్వం ప్రోత్సహించిందని రాజ్ కుమార్ తెలిపారు. పేద ప్రజలు తమ కష్టార్జితంతో ఏర్పాటు చేసుకున్న ఇండ్లను కూల్చివేయద్దని అన్నారు.

# గణేష్ నిమజ్జనానికి భారీ భద్రత..

## రాచకొండ సీపీ సుధీర్ బాబు కీలక ఆదేశాలు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
హైదరాబాద్ నగరంలో జరిగే గణేష్ నిమజ్జనోత్సవానికి హైదరాబాద్ సిటీ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.కాగా, సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్‌పై వినాయక విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. నిమజ్జనం ఏర్పాట్లను రాచకొండ సీపీ సుధీర్ బాబు ఈరోజు(సోమవారం) పరిశీలించారు. అనంతరం మీడియాతో సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ, రాచకొండ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి పదివేల మందితో భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్ కట్టపై 70 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.విగ్రహాలు తరలి వెళ్లే మార్గంలో 200కు పైగా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. ప్రస్తుతం మూడు క్రేన్‌లతో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తామని తెలిపారు. మహా నిమజ్జనం నాటికి ఎనిమిది క్రేన్‌లను అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు.

# హైడ్రా పరిధి పెంపు?



హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడి:
హైడ్రాను రీజినల్ రింగ్ రోడ్ వరకు విస్తరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటి వర కు హైడ్రా విస్తరిత ప్రాంతం ఔటర్ రింగ్ రోడ్ లోపలి వరకు మాత్రమే ఉన్నది. అ యితే, హైడ్రా ఏర్పడిన తర్వాత అక్రమనిర్మాణాదారుల చిట్టా బయటపడటం, చెరువుల్లోకి వచ్చే నిర్మాణాలను తొలగించడం, చెరువుల్లో నిర్మాణాలంటే భయపడే పరిస్థి తి ఇటు నిర్మాణాదారుల్లోనూ, అటు కొనుగోలు దారుల్లోనూ వచ్చిందనేది ప్రభుత్వం భావిస్తున్నట్టు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రేటర్ పరిధిలో ఇక ముందు చెరువుల్లోకి నిర్మాణాలు వస్తే ఎప్పటికైనా ప్ర మాదమనేది ప్రజల్లో ఏర్పడిందనీ, ఇక ముందు ఔటర్ వెలుపల కూడా చెరువుల ను పరిరక్షించాలంటే హైడ్రా అక్కడ వరకు ఉండాలనే నిర్ణయంతో ప్రభుత్వం ఉన్నట్టు హైడ్రా అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజల్లోనూ మార్పు వస్తుందనీ, నీటి వనరులు ఉన్న చోట ఇండ్లు కొనుగో లు చేయాలంటే ముందుగా అన్ని అనుమతులు ఉన్నాయా? లేవా? ఎఫ్‌టిఎల్, బఫ ర్ జోన్లలోకి వస్తాయా.? అనేది కూడా స మగ్రంగా సమాచారం సేకరించిన అనంతరమే కొనుగోలు చేసే పరిస్దితులు నెలకొన్నాయి.

దీఇని వెనుక హైడ్రా చర్యలే కీలకపాత్ర పోషించాయని ప్రభుత్వం భావించి రీజినల్ రింగ్ రోడ్ వరకు హైడ్రాను విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ప్రచారంలోకి వచ్చింది. హైడ్రా రంగ ప్రవేశంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులపై ప్రజల్లో పెనుమార్పు వచ్చిందనీ, ఈ నేపథ్యంలోనే హైడ్రాను రీజినల్ రింగ్ రోడ్ వ రకు విస్తరించి ఔటర్ వెలుపల ఉన్న చెరువులను కాపాడే దశగా ప్రభుత్వం స్టెప్ తీసుకోనున్నట్టు సమాచారం ఓఆర్ఆర్ పొడవు 158 కి.మీ.లుగా ఉంటే రీజినల్ రింగ్ రోడ్ పొడవు 340 కి.మీ.లుగా ఉన్నది..ఔటర్ లోపలి వైపున 455 చెరువులు ఉన్నాయి. వీటిల్లో హైడ్రా చేపట్టిన కూల్చివేతలు సంచలనంగా మారాయి. ఇంకా చర్యలు తీసుకోవడం జరుగుతూనే ఉన్నది. ఇప్పట్లో గ్రేటర్ పరిధిలోని చెరువుల వైపు అక్రమార్కులు తొంగిచూసే పరిస్థితి లేదనేది స్పష్టమవుతున్నదని ప్రభుత్వ భావన. ఔటర్ వెలపల ఉన్న చెరువులు 2402గా ఉన్నాయి. వీటిపైనా ప్రభుత్వం ఫోకస్ పెట్టినందున హైడ్రాను విస్తరించాలని నిర్ణయించింది. దీంతో హైడ్రా పరిధిలోకి మొత్తం చెరువులు 2852గా రానున్నాయి. ఈ చెరువుల్లోకి నిర్మాణాలు రాకుండా చేస్తే చాలు వాటిని కాపాడినట్టేననేది అధికార వర్గాల్లోని అభిప్రాయం.హైడ్రాను విస్తరిండం వల్ల చెరువుల ఉనికిని కాపాడాలని ప్రభుత్వం భావిస్తుందని అధికారులు వెల్లడించారు. 2852 చెరువుల చర్యలపై ఇప్పుడే దృష్టిసారిస్తే రానున్న రోజుల్లో కబ్జాలు మరింత తగ్గుముఖం పడుతాయనేది రాష్ట్ర ముఖ్యమంత్రి భావిస్తున్నట్టు సమాచారం. దీనికి తోడు చెరువుల్లోకి వచ్చి చేరుతున్న మురుగునీటిని కూడా అరికట్టే అవకాశాలున్నాయనే భావనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

**పాత తేదీల్లో అనుమతులకు..అక్రమార్కులకు చెక్**

భూవినియోగం పెరుగడం, భూములకు విపరీతంగా డిమాండ్ రావడంతో అక్రమార్కులు చెరువులను చెరబడుతున్నారేది బహిరంగ రహాస్యం. పాత తేదీల్లో, గ్రామపంచాయితీల నుంచి భవన నిర్మాణ అనుమతులు తీసుకుని యదేచ్ఛగా చెరువుల్లోకి చొచ్చుకుని వస్తూ నిర్మాణాలు సాగిస్తున్న విషయం హైడ్రా ప్రవేశంతో వెలుగులోకి వచ్చింది. ఈతరహాలోనే పాత తేదీల్లోని అనుమతులతో చెరువుల్లో నిర్మాణలు చేపట్టాలంటేనే జంకాల్సిన పరిస్థితులను తీసుకువచ్చేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పరిధిని విస్తరించాలని నిర్ణయించినట్టు తెలిసింది. గండిపేట్‌లో, మల్లంపేట్ కత్వాలోనూ పాత తేదీల్లో, గ్రామపంచాయితీల గడువు ముగిసిన అనంతరం కూడా పాత తేదీల్లో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం వల్ల చెరువుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందనీ ప్రభుత్వం యోచన. ప్రస్తుతం ఔటర్ వెలుపల 2402 చెరువులు ఉన్నాయి. వీటిల్లోకి నిర్మాణాలు లేఅవుట్లు రాకుండా చేయాలంటే హైడ్రాను విస్తరించాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు తెలిసింది.

# షాద్ నగర్ లో నకిలీ బంగారు నాణేల పట్టివేత..

## ముగ్గురు నిందితుల రిమాండ్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్‌నగర్ నకిలీ బంగారు నాణేలను అసలైన బంగారు నాణేలని నమ్మించి ఎక్కువ ధరకు విక్రయించాలని యత్నించిన ముగ్గురిని షాద్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడివెండి గ్రామానికి చెందిన భాషపాక సుజిత్,భాషపాక రమేశ్ అదే జిల్లా పాలకుర్తి మండలం మైత్తర గ్రామానికి చెందిన పలనాటి అశోక్ ముగ్గురు ఓ ముఠాగా ఏర్పడ్డారు. వీరు కర్ణాటకలోని బళ్లారిలో మహేశ్ అనే వ్యక్తి దగ్గర నకిలీ బంగారు నాణేలు కొనుగోలు చేశారు.ఈ నెల 5న రాత్రి షాద్‌నగర్ మీదుగా వాటిని హైదరాబాద్ తరలిస్తుండగా షాద్‌నగర్ పోలీసులు రాయికల్ టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నారు. ముగ్గురినీ శుక్రవారం రిమాండ్‌కు పంపినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నేను ఎవరో తెలుసా.. నేనే మీ శ్రీనిక ను









శ్రీ ప్రసాదం విశ్వనాథం శ్రీమతి ఉమా గార్ల
జ్యేష్ఠ పుత్రుడు ఆగు శ్రీ ప్రసాదం అనుదీప్ కుమార్ శ్రీ మతి సంజన ల ఏకైక ముద్దుల
పుత్రిక ను తేది 10-09-2024 మంగళవారం రోజున నా పుట్టిన రోజు
ఈ రోజు సాయంత్రము 7:30 ని లకు మీరు ప్రేమతో విచ్చేసి
నన్ను ఆశీర్వదించి భోజన తాంబూలాలు స్వీకరించగలరని మనవి.

**వేదిక**
ఎకె గౌడ్ ఫంక్షన్ హాల్, 7-1-282/C/B/22/C,
బల్కంపేట్ రోడ్,
శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం పక్కన
డిఎన్ ఎం కాలనీ
బి.కె గూడ.బల్కంపేట్ హైదరాబాద్..

ఇట్లు
**మీ శ్రీనిక**
ఆహ్వానించువారు
ప్రసాదం ఉమా విశ్వనాథం
Ph :9441512733,9441262455
9985882772,95535 58427

## తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగుతోంది

### ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్: ప్రజావినికిడి,
తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సీఎం, మంత్రులు ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు తప్పితే..
ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రులు ఢిల్లీకి గులాములుగా మారారని ఎద్దేవా చేశారు.
"ప్రజావైద్యం పూర్తిగా పడకేసింది, పేదలు చదువుకునే గురుకులాలను నిర్వీర్యం చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రాను తెరపైకి తెచ్చారు. చట్టం చేయకుండా జీవో ద్వారానే హైడ్రాను నడుపుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం పెట్టి బస్సుల సంఖ్యను తగ్గించారు. రైతుబంధు రాక, రుణమాఫీకాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ 9 నెలల పాలనలో 400 మందికిపైగా రైతులు చనిపోయారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ చేసిన మోసానికి సురేందర్‌రెడ్డి ఆత్మహత్యే తార్కాణం. ఫసల్ బీమా అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది.. కానీ ఇప్పటి వరకు దాని ఊసే ఎత్తట్లేదు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆందోళన బాట పడితే ప్రభుత్వం పట్టించుకోలేదు ఎమ్మెల్యేల పార్టీమార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరి మంత్రి అవుతున్నారు. భారాస తరహాలోనే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే కోర్టు నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా విలువలతో కూడిన రాజకీయాలను కోరుకుంటోంది"అని లక్ష్మణ్ అన్నారు.

## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..

### తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్,సెప్టెంబర్ 9,ప్రజావినికిడిబీ
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం సోమవారం మధ్యాహ్నానికి తీవ్ర వాయుగుండంగా మారిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో పెనుగాలులు వీస్తున్నాయని చెప్పారు. ఒడిశాలోని పూరి తీరానికి 50 కి.మీ. దూరంలో గంటకు 10 కి.మీ. వేగంతో వాయుగుండం నెమ్మదిగా కదులుతోందని వివరించారు. దీని ప్రభావంతో తీరం వెంబడి పెనుగాలులు వీస్తాయని వివరించారు. సోమవారం సాయంత్రానికి పూరి వద్ద వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ వాయుగుండం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి, గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఉత్తరాంధ్ర, అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. గంగవరం, కళింగపట్నం, భీమునిపట్నం, కాకినాడ పోర్టులలో మూడో నెంబర్ ప్రమాద సూచికను జారీ చేశారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయని, వాయుగుండం ప్రభావంతో వరదలు ముంచెత్తే ప్రమాదం ఉందని అధికారులు ప్రజలను హెచ్చరించారు. వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని, లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ఘాట్ రోడ్ లలో ప్రయాణించవద్దని వాహనదారులను హెచ్చరించారు. పలు ఘాట్ రోడ్ లలో వాహనాల రాకపోకలను అధికారులు నిషేధించారు. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు వెల్లడించారు. కుమ్రంభీం, ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# యాక్షన్ డ్రామాగా దేవర మూవీ

## సందీప్ వంగాతో ఎన్టీఆర్ తదుపరి చిత్రంపై ర్యూమర్స్



ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర'లోని పాట విడుదలైన దగ్గర నుంచి రోజూ హీరో ఎన్టీఆర్ పేరు టాప్‌లో కొనసాగుతోంది. తాజాగా 'దేవర' ట్రైలర్ రిలీజ్ అప్‌డేట్ పంచుకోవడం, ఎన్టీఆర్ ప్రమోషన్స్ కోసం ముంబయి వెళ్లడం, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాను కలవడం.. ఇలాంటి విశేషాలతో నేడు యంగ్ టైగర్ పేరు మీద పోస్టులు తెగ షేర్ అవుతున్నాయి. ఎన్టీఆర్ హీరోగా డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న చిత్రం 'దేవర'. సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ ముంబయి వెళ్లారు. అక్కడ అభిమానులతో కలిసి సందడి చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు ఎక్స్‌లో షేర్ అవుతున్నాయి. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ చిత్రం ట్రైలర్ రేపు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సెప్టెంబర్ 10 సాయంత్రం 5.04 గంటలకు దీన్ని రీలీజ్ చేయనున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. అందులో ఎన్టీఆర్ పవర్‌ఫుల్‌లో కనిపిస్తున్నారు. కత్తి పట్టుకొని సముద్రంలో నడుస్తున్నట్లు చూపించారు. మూవీ యూనిట్ కొత్త పోస్టర్ రిలీజ్ చేయడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ముంబయి వెళ్లిన ఎన్టీఆర్ అక్కడ స్టార్ దర్శకుడు సందీప్ వంగాను కలిశారు. ఈఫొటో బయటకు వచ్చిన దగ్గర నుంచి రకరకాల చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం సందీప్ వంగా 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నారు. దీని తర్వాత ఎన్టీఆర్‌తో సినిమా తీసే అవకాశం ఉందని కొందరు చర్చించుకుంటున్నారు. మరికొందరు మాత్రం 'దేవర ప్రమోషన్ భాగంగా సందీప్ వంగా ఈ టీమ్‌ను ఇంటర్వ్యూ చేస్తారని అనుకుంటున్నారు. ఎన్టీఆర్- సందీప్‌ల ఫొటో మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. 'దేవర' టీమ్ ఇటీవల మూడో పాటను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. 'కొరమీనా నిన్ను కోసుకుంటా ఇయ్యాల... పొయిమీన మరిగిందె మస్సాలా...' అంటూ మొదలయ్యే ఈ పాటని రామజోగయ్య శాస్త్రి రచించగా, అనిరుధ్ రవిచందర్ స్వరపరిచారు. ఈ పాటలో ఎన్టీఆర్ డ్యాన్స్, జాన్వీ కపూర్ అందం, ఆ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని టాప్‌లో కొనసాగుతోంది. సెప్టెంబర్ 27న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# తమన్నా.. ఇప్పటికే 2సార్లు బ్రేకప్ ..



స్టార్ హీరోయిన్ తమన్నా.. అటు నార్త్.. ఇటు సౌత్ లో వరుస అవకాశాలు అందుకుని దూసుకుపోతున్న విషయం తెలిసిందే. తెలుగు, తమిళ భాషలతో పాటు హిందీలో కూడా నటిస్తోంది. మంచు మనోజ్ శ్రీ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన మిల్కీ బ్యూటీ.. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన హ్యాపీ డేస్ సినిమాతో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా సినీ ఇండస్ట్రీలో అదరగొడుతోంది అమ్మడు. %ూణఎజు=ుజూవీజుచీ% రీసెంట్ గా తన చిత్రాలతో అలరిస్తోంది తమన్నా. డైరెక్టర్ సుందర్ సి తీసిన బాక్ మూవీలో యాక్ట్ చేసింది. సూపర్ స్టార్ రజనీకాంత్ జైలర్ మూవీలో కావాలయ్యా అంటూ అదరగొట్టింది. గ్లామర్ షోతో ఫిదా చేసింది. రీసెంట్ గా వచ్చిన స్త్రీ 2లో ఐటెం సాంగ్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న ఓదెల-2 షూటింగ్ స్టేజ్ లో ఉంది. ఇప్పటికే ఆ మూవీ నుంచి రిలీజ్ అయిన తమన్నా పోస్టర్లు.. మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. కాగా, తమన్నా.. కొన్ని నెలలుగా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ షిప్ లో ఉన్న విషయం తెలిసిందే. లస్ట్ స్టోరీస్ వెబ్ సిరీస్ టైమ్ లో వారిద్దరూ ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని వాళ్లే పలుమార్లు తెలిపారు. అయితే రిలేషన్ షిప్ విషయంలో తనకు కొన్ని బ్యాడ్ ఎక్స్పీరియన్స్ లు ఉన్నాయని తమన్నా తాజాగా తెలిపింది. తన లైఫ్ లో రెండు బ్రేకప్ స్టోరీస్ ఉన్నాయని చెప్పింది. పలు కారణాల వల్ల వర్కౌట్ అవ్వలేదని, అందుకే అలా అయిందని పేర్కొంది. టీనేజ్ లో తనకు ఫస్ట్ బ్రేకప్ జరిగిందని తెలిపింది తమన్నా. అప్పుడు చాలా బాధపడ్డానని చెప్పింది. ఒక పర్సన్ కోసం తన లైఫ్ వదులుకోవడం నచ్చలేదని పేర్కొంది. అందుకే బ్రేకప్ చెప్పుకున్నట్లు వెల్లడించింది. తాను జీవితంలో ఏదైనా కొత్తగా సాధించాలనుకుంటానని తెలిపింది. ఫస్ట్ బ్రేకప్ జరిగిన కొన్ని నెలల తర్వాత మరో వ్యక్తితో మూవ్ అయ్యానని చెప్పింది. కానీ అతడు కూడా తనకు సెట్ కాడని అనిపించిందని తమన్నా తెలిపింది. ముఖ్యంగా ప్రతి చిన్న మ్యాటర్ కు అబద్ధం చెప్పే వాళ్లంటే తనకు నచ్చదని తెలిపింది. అలాంటి వారికి దూరంగా ఉండాలని ఎప్పుడూ అనుకుంటానని చెప్పింది. అందుకే ఆ వ్యక్తితో రిలేషన్ షిప్ కంటిన్యూ చేస్తే చాలా డేంజర్ అని భావించినట్లు వెల్లడించింది. అలా ఆ పర్సన్ తో లవ్ కహానీ ముగిసిపోయిందని తెలిపింది. మొత్తానికి తన లైఫ్ లో రెండు బ్రేకప్ స్టోరీలు ఉన్నట్లు వెల్లడించింది. కానీ విజయ్ వర్మతో డేటింగ్ విషయంపై స్పందించలేదు.

# పూజా హెగ్డే.. తగ్గక తప్పట్లేదు..



పూజా హెగ్డే.. సౌత్ ఇండియాలో మొన్నటి వరకు ఒక రేంజ్ లో బిగ్ ప్రాజెక్టులను సొంతం చేసుకుంటూ వెళ్ళింది. కానీ అమ్మడి బ్యాడ్ లక్ ఏమిటో గాని చేసిన పెద్ద సినిమాలన్నీ దెబ్బ కొట్టాయి. కెరీర్ మొదటి నుంచి కూడా పూజ పాపతో లక్కు దోబూచులాడుతోంది. 2012లో మూగమూడి అనే తమిళ్ సినిమాతో పూజా హెగ్డే హీరోయిన్ గా కెరియర్ ప్రారంభించింది. ఆ సినిమా వచ్చిన రెండేళ్ల తర్వాత తెలుగులోకి ఒక లైలా కోసం సినిమాతో అడుగుపెట్టింది. %ూణఎజు=ుజూవీజుచీ% ఈ చిత్రంలో నాగ చైతన్యకి జోడీగా పూజా హెగ్డే నటించింది. నెక్స్ట్ ముకుంద సినిమాలో వరుణ్ తేజ్ తో జతకట్టింది. పూజా హెగ్డే మొదటి మూడు సినిమాలు సౌత్ లో పెద్దగా సక్సెస్ కాలేదు. హిందీలోకి మోహింజదారో సినిమాతో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఆ సినిమాలో హృతిక్ రోషన్ కి జోడీగా పూజా హెగ్డే నటించింది. ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. మరల దువ్వాడ జగన్నాథమ్ సినిమాతో టాలీవుడ్ లోకి వచ్చిన పూజా మొదటి కమర్షియల్ హిట్ అందుకుంది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా జెట్ స్పీడ్ తో పూజా హెగ్డే కెరియర్ కొనసాగింది. 2022లో పూజా హెగ్డే నటించిన నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి. వీటిలో ప్రభాస్ రాధేశ్యామ్ కూడా ఉండటం విశేషం. అయితే ఈ నాలుగు సినిమాలలో మూడు డిజాస్టర్ అయ్యాయి. బీస్ట్ మూవీ మాత్రం యావరేజ్ టాక్ తెచ్చుకుంది. 2023లో బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ కి జోడీగా నటించిన కిసీకా భాయ్ కిసీకి జాన్ మూవీ రిలీజ్ అయ్యి డిజాస్టర్ అయ్యింది. అదే సమయంలో గుంటూరు కారంతో పాటు ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలలో ఛాన్స్ లని పోగొట్టుకుంది. ప్రస్తుతం ఆమె కెరియర్ చెప్పుకోదగ్గ స్పీడ్ లో లేదు. తమిళంలో సూర్యకి జోడీగా కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రంలో నటిస్తోంది. చేతిలో సినిమాలు లేకపోవడం, ఆశించిన స్థాయిలో సక్సెస్ లు రాకపోవడంతో పూజా హెగ్డే రెమ్యునరేషన్ తగ్గించేసిందంట. గత ఏడాది వరకు కోటి రూపాయిలకి పైగానే రెమ్యునరేషన్ తీసుకున్న పూజా హెగ్డే ఇప్పుడు కోటి కంటే చాలా తక్కువగానే తీసుకుంటుందంట. హిందీలో షాహిద్ కపూర్ కి జోడీగా దేవ్ అనే సినిమాని పూజా హెగ్డే కంప్లీట్ చేసింది. ప్రస్తుతం ఆమె హోప్స్ అన్ని కూడా దేవ్ చిత్రం మీదనే ఉన్నాయి. తెలుగులో ఒక స్టార్ హీరో సినిమా కోసం పూజా హెగ్డేని ప్రముఖ నిర్మాణ సంస్థ సంప్రదించినట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో ఈ సినిమాలో ఈ క్లారిటీ వస్తుందంట. సరైన కమర్షియల్ బ్రేక పడితే మరల కెరియర్ స్పీడ్ అప్ అవుతుందని పూజా హెగ్డే భావిస్తోందంట. మరి అలాంటి బ్లాక్ బస్టర్ రావాలంటే కొంతకాలం పూజా హెగ్డే రెమ్యునరేషన్ తగ్గించి మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేయక తప్పదు.

# సుధీర్ బాబు... మా నాన్న సూపర్ హీరో




ఈ ఏడాది హరోంహర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్‌బాబు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఇప్పటికే ఫాదర్స్ డేసందర్భంగా రిలీజ్ చేసిన ప్రీలుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ షేర్ చేశారు.చేతక్ బండిపై కూరగాయలు తీసుకెళ్తున్న సుధీర్ బాబు, స్కూల్‌కెళ్తున్న చిన్నారికి షేక్ హ్యాండ్ ఇవ్వడం ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లూసర్' వెబ్‌సిరీస్ ఫేం అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్, సీఏఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో విభిన్న కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించబోతున్నామని ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు దర్శకుడు. ఈ మూవీలో సాయిచంద్, షాయాజీషిండే, రాజు సుందరం, శకాంక్, ఆమని, హర్షిత్ రెడ్డి ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి జై క్రిష్ సంగీతం అందిస్తుండగా..సునీల్ బలుసు నిర్మిస్తున్నారు.

# మరో పెళ్లి పెటాకులు.. విడాకులు తీసుకుంటున్నట్లు జయం రవి వెల్లడి



నటుడు జయం రవి సంచలన ప్రకటన చేశారు. 15 ఏళ్ల వివాహ బంధానికి ఆయన స్వస్తి పలికారు. భార్యతో విడాకులు తీసుకున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా రవి తన భార్య ఆర్తితో విడాకులు తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ విషయాన్ని వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఇద్దరం ఇష్టపూర్వకంగానే విడాకులు తీసుకుంటున్నట్లు రవి నోట్‌లో తెలిపారు. జీవితం ఎన్నో అధ్యాయాల తో నిండిన ప్రయాణం. ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. మీలో చాలామంది నన్ను ఆదరించి నాకు మద్దతుగా నిలిచారు. అందుకే నేనెప్పుడు నా అభిమానులతో పారదర్శకంగా, నిజాయతీగా ఉంటాను. నేడు మీ అందరితో ఓ వ్యక్తిగత విషయాన్ని పంచుకుంటున్నా. ఈ విషయాన్ని భారమైన హృదయంతో మీకు చెప్పాల్సి వస్తోంది. ఎన్నో ఆలోచనలు, చర్చల తర్వాత నేను, నా భార్య ఆర్తి విడాకులు తీసుకోవాలనే కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నాం. తొందరపాటుతో ఈ నిర్ణయం తీసుకోలేదు. మా ఇద్దరి మంచి కోసమే ఇలా చేస్తున్నాం. మాతో పాటు మా కుటుంబ సభ్యుల గోప్యతను గౌరవించాలని మీ అందరినీ కోరుతున్నాను. ఈ విషయంపై ఆరోపణలు మానేయాలని అందరినీ కోరుతున్నా, ఇది పూర్తిగా మా వ్యక్తిగత విషయం. సినిమాల్లో నటిస్తూనే ఉంటాను. మీ అందరికీ వినోదాన్ని పంచడం కోసం కష్టపడతాను. ఎప్పటికీ మీ జయం రవిగా మీ గుండెల్లో ఉంటా. ఎప్పటికీ ఇలానే సపోర్ట్ అందిస్తారని ఆశిస్తున్నా' అని జయం రవి పేర్కొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613